నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,11 మే 2024

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

- ఈఓపై చర్యలకు డిమాండ్

కాకినాడ,మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. నాయకులు ఆలయాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనకూడదు. కేవలం దేవుడిదర్శనంచేసుకునివెళ్లిపోవాలి.కానీకాకినాడ రూరల్ సర్పవరంలోని శ్రీ భావనారాయణస్వామివారి కల్యాణ మహోత్సవాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో వైసీపీకి చెందిన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌తోపాటు వైసీపీ నాయకులతో కలిపి ఆలయ ఈవో భీమశంకరం రాట ముహూర్తం చేశారని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. ముఖ్యంగా శృంగార వల్లభస్వామి దేవస్థానంలో కళ్యాణం సందర్భంగా ట్రస్టు బోర్డ్ ను దర్శనానికే పరిమితం చేశారు. అదేవిధంగా కాంద్రకోట నూకాలమ్మ జాతరకు సంబంధించి ఆలయ ఈవో ఆహ్వాన పత్రికపై పేర్లు ముద్రిస్తాము అన్నప్పుడు అధికారులు అంగీకరించలేదు. కానీ తానే రాజు తానే మంత్రిగా వ్యవహరించే సర్పవరం ఈఓ భీమశంకరం నేరుగా ఆలయంలో వైసీపీ నాయకులతో కార్యక్రమం జరిపించడంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఇదే అంశంపై ఇప్పటికే దేవాదాయశాఖ కమిషనర్, జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదులందాయి. వారు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చూస్తాం లేదంటే నేరుగా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని టిడిపి, జనసేన నాయకులు తెలిపారు.

ల్యాండ్ టైటిలింగ్ భూతం...

కూటమితోనే పరార్

'గుడ్‌మార్నింగ్ జనసేన' కార్యక్రమంలో బొలిశెట్టి సత్య
- సూపర్ సిక్స్ సునామీ : మధు వీరేష్
- కాకినాడ ఎంపి అభ్యర్థి టీ టైం ఉదయ్‌ని గెలిపించండి : దాసరి రాము

కాకినాడ,మేజర్‌న్యూస్ : వైసీపీ ప్రభుత్వం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆస్తులకు భద్రత లేకుండా పోయిందని, ఇప్పుడు ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో జగన్ ప్రజల వ్యక్తిగత ఆస్తులపై హక్కును కూడా ప్రభుత్వమే లాక్కునేలా ఈ చట్టం ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుచేస్తుందని జనసేనకార్యదర్శిబొలిశెట్టి సత్యఅన్నారు.శుక్రవారంకాకినాడ పార్లమెంట్ కమిటీ సభ్యులు దేవు మధు వీరేష్ ఆధ్వర్యంలో 'గుడ్‌మార్నింగ్ జనసేన' కార్యక్రమం కాకినాడ నగరంలలోశ్రీనని జెఎన్టీయు గ్రౌండ్స్ వాకర్స్ మధ్య నిర్వహించారు. వాకర్స్‌కి టీ అందించి కాకినాడ ఎంపి టీ టైం ఉదయ్‌కి గాజుగ్లాసుపై, కాకినాడ అసెంబ్లీ అభ్యర్థి వనమాడి కొండబాబుకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినబొలిశెట్టిసత్య,దాసరిరాములు మాట్లాడుతూ కూటమి విజయం తథ్యం అని, సైకో జగన్ పాలన అంతానికి మే 13 ఎప్పుడు వస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. వంద శాతం ఓట్లు వేసేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటు వున్న ప్రతిఒక్కరూ తప్పకుండా ఓటు వేసితీరాలని అప్పుడే దుర్మార్గుల ఆటలు కట్టగలమని అన్నారు.

కాకినాడ పార్లమెంట్ కమిటీ సభ్యులు దేవు మధు వీరేష్ మాట్లాడుతూ సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు. ప్రజల మ్యానిఫెస్టోతో ప్రత్యర్థి గుండెలు గుబేల్‌మన్నాయని చెప్పారు. మంచివాడు, అందరికీ అందుబాటులో ఉండేవాడు టీ టైం ఉదయ్‌కి గాజుగ్లాసుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీ ఇవ్వాలని కోరారు. అనంతరం అక్కడ ఉన్న వాకర్స్ అందరికీ టీ అందించారు. వాకర్స్‌లో విశేష స్పందన లభించింది.దాసరిరాము, బొలిశెట్టి సత్యలతో వాకర్స్ కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంతం గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం..

జన సైనికుడు చంటి రెడ్డి ఆధ్వర్యంలో రమణయ్యపేటలో భారీ ర్యాలీ...
నానాజీ గెలవాలని సర్పవరం జంక్షన్లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...

కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ : కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి పంతం నానాజీ అఖండ మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని జనసైనికులు, రమణయ్యపేట మాజీ వార్డ్ మెంబర్ పీజే స్వామి(చంటి రెడ్డి) స్పష్టం చేశారు. శుక్రవారం సర్పవరం జంక్షన్ నుండి సుమారు 200 మంది జనసేన అభిమానులు, నాయకులు, మహిళా కార్యకర్తలతో రమణయ్యపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా సర్పవరం జంక్షన్ వద్ద ఉన్న వెంకటేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్, మాజీ వార్డు మెంబర్లు యాదగిరి సత్య నారాయణ, జే విశ్వేశ్వరరావులు, జనసేన సైనికులు పాలిక అరవిందు, వలిసెట్టి నరేంద్ర కుమారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంటిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో మార్పు రావాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, కాకినాడ రూరల్ మండలంలో పంతం నానాజీ అఖండ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, అశాంతిలతో అల్ల కొల్లాలంగా ఉందన్నారు. కాకినాడ రూరల్ మండలం అభివృద్ధి చెందాలంటే పంతం నానాజీ శాసన సభ్యులుగా గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరగాలంటే ఉమ్మడి కూటమి ద్వారా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అదేవిధంగా కాకినాడ రూరల్ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

జనసేన నాయకుడు నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వైసీపీ అవినీతిని అంతం చేయాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు తో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా కాకినాడ రూరల్ మండలంలో పంతం నానాజీ, కాకినాడ ఎంపీ తంగళ్ళ ఉదయ శ్రీనివాసులు అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జనసైనికులు, తెలుగుదేశం , బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా రమణయ్యపేటలో ర్యాలీ దండు పొంత నుంచి ప్రారంభమై ఎస్ఆర్ఎంటి ఐనాక్స్ థియేటర్ మీదుగా ఇందిరా కాలనీ, దండుపుంత, కాలువ గట్టు మీదుగా ర్యాలీ అంగరంగ వైభవంగా జరిగింది.

జగన్ సంక్షేమమే శ్రీరామరక్ష

- ప్రముఖ సినీ దర్శకులు కళ్యాణ్ కృష్ణ
- పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని, జగన్ సంక్షేమమే శ్రీరామరక్ష అని ప్రముఖ సినీ దర్శకులు కళ్యాణ్ కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయం నందు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు మరియు కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై, కాకినాడ రూరల్ శాసనసభ్యులు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి కురసాల కన్నబాబు సోదరుడు, ప్రముఖ సినీ దర్శకులు కురసాల కళ్యాణ్ కృష్ణ సమక్షంలో, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామం, ఐశ్వర్య నగర్ లోని వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టా జగన్మోహన్ కిషోర్ ఆధ్వర్యంలో రాయుడు శ్రీను, పెంకె గణేష్, కొండయ్య, నూకరాజు, శ్రీను, మామిడిశెట్టి సురేష్, సురేంద్ర, కొప్పిశెట్టి విజయరావు, గోపరకుండా సుబ్రమణ్యం, అజయ్, పెంకె శివకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు 20 మంది వై.ఎస్.అర్.కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ

- ప్రచార వాహనంతో కాకినాడలో పౌర సంఘం విస్తృత ప్రచారం

కాకినాడ, మేజర్ న్యూస్ : మే 13 సోమవారం ఉదయం గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లో ప్రతి పౌరుడు బాధ్యతా యుతంగా ఓటు హక్కు వినియోగించాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. సంఘం కన్వీనర్ ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు మైక్ మోటారు వాహనంపై మూడు రోజుల ప్రచార జాతా చేపట్టారు. రెండవ రోజు శుక్రవారం నాడు కాకినాడ రూరల్ లోని వలసపాకల, రమణయ్యపేట, తిమ్మాపురం, సర్పవరం, తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ గ్రామాల్లో పర్యటన చేశారు. గాంధీనగర్, రామారావుపేట, జగన్నాథపురం, ఎల్.బి. నగర్, శశికాంత్ నగర్, ప్రతాప్ నగర్ మున్నగు ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించారు. ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. పోటీలో వున్న అభ్యర్థుల్లో ఒకరికి ఓటు వేయాలని కోరారు. పోటీలో వున్న అభ్యర్థులు నచ్చకుంటే నోటాకు ఓటు వేయాలని తెలిపారు. అంబేద్కర్ మహాశయుడు అందరికీ ఓటు హక్కు కల్పించగా సుప్రీం కోర్టు ఆదేశాలతో ఎన్నికల కమీషన్ నోటా ప్రవేశం చేయించిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రతి ఇవిఎం మెషిన్ లో ఆఖరి బటన్ గా నోటా గుర్తు వుంటుందని తెలియజేసారు. పోలింగ్ శాతం తగ్గడం ప్రజాస్వామ్య విధానం కాదన్నారు. నూరు శాతం ఓటింగ్ జరగడం వలన ప్రజా నిర్ణయం పటిష్టం కాగలదన్నారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్, ఎస్పి సతీష్ కుమార్, ఆర్డిఓ ఇట్ల కిషోర్, కమీషనర్ వెంకటరావు పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

పిఠాపురంలో పవన్ రోడ్ షో..

- అడుగడుగునా పవన్‌కు స్వాగతం పలికిన అభిమానులు
- భారీ బైక్ ర్యాలీతో తరలివచ్చిన అభిమానులు,కార్యకర్తలు

పిఠాపురం,మేజర్‌న్యూస్ : పిఠాపురంలో జనసేన అధినేత, పిఠాపురం నియోజకవర్గ కూటమి అభ్యర్థి పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించారు. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామం నుంచి మొదలైన పవన్ కళ్యాణ్ రోడ్ షో పిఠాపురం పట్నం జగ్గయ్య చెరువు కాలనీ, పాదగయ్య జంక్షన్, వాడు సెంటర్, కోటగుమ్మం,మార్కెట్ఏరియామీదుగా కొనసాగింది.పిఠాపురం లో నిర్వహించిన పవన్ కళ్యాణ్ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. అడుగడుగునా అభిమానులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ కు అపూర్వ స్వాగతంపలికారు.వందలాది మోటార్ సైకిళ్లతో పవన్ కళ్యాణ్ కాన్వాయ్ ఎదుట అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.పవన్ రోడ్‌షో మండుటెండలో కొనసాగడంతో... ఎక్కడికి అక్కడ మజ్జిగప్యాకెట్లు, మంచినీరు అందే విధంగా తగిన ఏర్పాట్లు చేశారు.అయితే ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 9గంటలకు మొదలు కావాల్సిన పవన్ కళ్యాణ్ రోడ్‌షోమధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కావడంతో ఉదయం నుంచి పవన్ అభిమానులు కాస్త ఇబ్బందులు పడ్డారు. జనసేనఅధినేత పవన్ కళ్యాణ్ రోడ్ షోకు తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ ఆధ్వర్యంలో రావణ్ రోడ్ షో కూడా తగిన ఏర్పాట్లు చేశారు. అక్కడక్కడ జనసేన నాయకుల మధ్య సమనమయ లోపం కనిపించింది. మోహన్ రోడ్ షో పిఠాపురం పట్టణం మీదుగా గొల్లప్రోలు వరకు కొనసాగింది.పవన్ వెంటరోడ్ షోలోటిడిపిజనసేనబిజెపినాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమమే ఆయుధం

కనీవిని ఎరుగని అభివృద్ధి హ్యాట్రిక్ దిశగా జగ్గిరెడ్డి...

కొత్తపేట,మేజర్‌న్యూస్: హోరాహోరీగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మరోసారి పోటీ చేస్తుండగా.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బండారు సత్యానందరావు బరిలో నిలిచారు.ఇద్దరు నియోజకవర్గంలో విస్తృత ప్రచారంతో దూసుకుపోతున్నారు. వైసిపి అభ్యర్థి జగ్గిరెడ్డి వరుసగా రెండు సార్లు గెలుపొందారు. ఇప్పుడు మూడో సారి గెలిచి హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతున్నారు.అభివృద్ధేనన్నుగెలిపిస్తుందని ధీమా..నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందని జగ్గిరెడ్డి ధీమాగా ఉన్నారు.సుమారు రూ.2,200 కోట్లతో సంక్షేమ పథకాలు అందించగా, రూ.650 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.వైద్యం,విద్యకు పెద్దపీట వేసారు.అంతే కాకుండా ఇతర పార్టీల కార్యకర్తలు, నాయకులను వైసీపీ లోకి చేర్చుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూపోతున్నారు.గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఈసారి ఎక్కువ తెచ్చుకోవాలనే పట్టుదలతో ఆయన క్షేత్రస్థాయిలో నాయకులు,కార్యకర్తల సహకారంతో కార్యక్రమాలు చేపడుతున్నారు .అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ ఎక్కడికక్కడ వైసీపీ శ్రేణులతో మమేకమవుతున్నారు.జననేతగా జగ్గిరెడ్డి కి ప్రత్యేక గుర్తింపు...ప్రజా క్షేమం కోసం నిరంతరం ప్రజాల్లోనే ఉంటూ అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తిగా జగ్గిరెడ్డి కి ప్రత్యేక గుర్తింపు లభించింది.గతంలో తన తండ్రి సోమ సుందర్ రెడ్డిఎమ్మెల్యేగాపనిచేసినప్పుడుపేదప్రజలకు అందు బాటులో ఉంటూ చెరగని ముద్ర వేసుకున్నారు.తన తండ్రిని ఆదర్శంగా తీసుకున్న జగ్గిరెడ్డి వారసత్వ రాజకీయాలను ఎంతో హుందాతనంగా చేస్తూ తండ్రికితగ్గ తనయుడిగాపేరు సంపాదించుకున్నారు.

చిర్ల వెంట పోటెత్తిన జనం

రావులపాలెం,మేజర్‌న్యూస్: రావులపాలెం నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి .మే 13 న జరగనున్న ఎన్నికలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిమరలా ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి గారిని చూడాలని,రావులపాలెం సెంటర్ నుండి ఊబలంక, మెర్లపాలెం గ్రామాల మీదుగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకువై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి పాదయాత్ర నిర్వహించారు.చిర్ల నిర్వహించిన ఈ పాదయాత్రకు నియోజకవర్గ నలుమూలల నుండి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు, ప్రజలు, నాయకులు భారీ ఎత్తున హాజరై వెంకటేశునిసన్నిధికిచేరుకునిస్వామివారిని దర్శించు కుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎన్‌డిఎ కూటమికే మా మద్దతు

- శెట్టిబలిజ సంఘీయులు

అంబాజీపేట,మేజర్ న్యూస్ : మండలంలోని శెట్టిబలిజ సంఘీ యులు అధికశాతం ఎన్‌డిఎ కూటమికి సంఘీభావం తెలుపు తున్నామని శెట్టిబలిజ నాయకులు తెలిపారు. టిడిపి నాయకులు బొంతు పెదబాబు స్వగృహంలో శెట్టిబలిజ సంఘీయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ మండలంలోని శెట్టిబలిజ సంఘీయులు అధికశాతం ఎన్‌డిఎకూటమికిమద్దతు తెలుపుతు న్నామనిఅన్నారు.శెట్టిబలిజవర్గీయులందరూవైసిఎలో ఉన్నారని మిడిమిడి జ్ఞానంతోకొంతమందిమాట్లాడడం సరికాదన్నారు. పి.గన్నవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారా యణ, అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తమ మద్దతు తెలిపారు.ఈ సమావేశంలో దాసరివీరవెంకటసత్యనారాయణ,వాసంశెట్టి చిన బాబు, దొమ్మేటిశ్యాం,మట్టపర్తిపండు,మట్టపర్తిచంద్రశేఖర్, యన మదల రాజబాబు, వాసంశెట్టి రాంబాబు, అప్పారి సత్యనారాయణ, ఎమ్.ఎన్.వి. సత్యనారాయణ, మట్టపర్తి సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా సూరిబాబు జన్మదిన వేడుకలు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఇరుసుమండ గ్రామానికి చెందిన ఆకుల సూరిబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం బాల విజయరావు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంచార జాతుల ఎంబీసీ డైరెక్టర్ యడ్లపల్లి తుక్కియ్య, ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య, మాజీ సర్పంచ్ ఆకుల దొరబాబు, మాజీ ఉపసర్పంచ్ ఆకుల నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ నేదునూరి వెంకటరమణ, టీడీపీ నాయకులు మోకా శ్రీను, నేదునూరి బాబులు, రంకిరెడ్డి వీర్రాజు, నాతి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం

అంబాజీపేట,మేజర్న్యూస్ : ముక్కామల గ్రామంలో, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దువ్వూరిసురేష్ స్వగృహంలో పి.గన్నవరం నియోజకవర్గ బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు జరిగింది. ఈసదస్సులో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కూటమిని గెలపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆది శైవ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మురమళ్ళ రాంబాబు, బిజెపి జిల్లా నాయకులు చెరుకూరి గోపాలకృష్ణ, జనసేన నాయకులు బెల్లంపూడి ఎంపీటీసీ యర్రా ప్రగడ గోపి ,అడ్డాల రాంబాబు మాజీ ఎంపీపీ చల్లా బిందు మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చివరగా ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, పి.గన్నవరం నియోజకవర్గం టూ మెన్ కమిటీ సభ్యులు నామన రాంబాబు హాజరై తమ సందేశం వినిపించి, మన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు.

భారీ జనసైన్యంతో పిఠాపురంలో..

పవన్ కళ్యాణ్ ర్యాలీ

- డెబ్భై వేలమందికి భోజన ఏర్పాట్లు
- దగ్గరుండి చికెన్ బిర్యానీ తయారు చేయించిన మధు వీరేష్
- ప్రత్యేక వాహనాల్లో వేలాది బిర్యాని పార్సిల్స్ తరలింపు
- కూటమి గెలుపు – అభివృద్ధి కిమలుపు .. మధు వీరేష్

కాకినాడ, మేజర్న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఘట్టం చివరి ఆంఖానికి చేరింది..కూటమివిజయందాదాపు ఖాయంగా ప్రజలు ఆశీర్వాదిస్తున్నట్లు పవనాలు కనిపిస్తుంది..ఎక్కడికెళ్లినాఒక్కటేమాటజైపవన్,జై చంద్రబాబు, జై మోది మాటే.. మ్యానిఫెస్టో ఓఅద్భుతం ..ఇది ఇలా ఉంటే శుక్రవారం పిఠాపురంలో భారీజనసైన్యంతో పవన్కళ్యాణ్ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీలో డెబ్భై వేలమంది పాల్గొనే అవకాశం ఉంది. వీరికి రెండు వాటర్ పేక్కెట్లు, పెరుగు, చికెన్ కర్రీతో శ్రీకన్య బిర్యానీ తయారు చేసి మెత్తం కలిపి ఒక యూనిట్గా ప్యాకింగ్చేసిపంపిణీకి వ్యానుల్లో తరలిస్తున్నారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ కమిటీ సభ్యులు దేవు మధు వీరేష్ మీడియాతో వివరాలు పంచుకొన్నారు. పవన్ కళ్యాణ్ భారీ జనసైన్యం ర్యాలీకి విశేష స్పందనతో వేలమంది తరలి వస్తున్నారని చెప్పారు. ఏర్పాట్లు చాలా జాగ్రత్తగా హై క్వాలిటీతో తయారు చేయడం జరిగిందని మధు వీరేష్ తెలిపారు.

పసుపురంగు పులుముకున్న చింతూరు మన్యం

- జామాల్ ఖాన్ ఆధ్వర్యములో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు డివిజన్ కేంద్రంలో శుక్రవారం నాడు జామాల్ ఖాన్ ఆధ్వర్యములో కూటమి శ్రేణులుభారీర్యాలీచేశారు. జమాల్ ఖాన్ పిలుపు మేరకు భారీగా తరలి వచ్చిన కూటమి కార్యకర్తలతో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి శిరీష దేవినీ, కమలం గుర్తుపై ఓటు వేసి ఎం పి అభ్యర్థి కొత్తపల్లి గీతను గెలిపించండి అని చింతూరులో ఉన్న మెయిన్ రోడ్డు సెంటర్, శబరి ఒడ్డు, గొల్ల బజార్, బిసి కాలని, ఓడ బజార్, ఎస్టి కాలనీలో వందలాదిమంది టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలతో భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల టిడిపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు డి.వి.ఎస్.ఎన్. రమణ రెడ్డి, జనసేన మడివి రాజు, కూటమి నేతలు, కూటమి పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డికి ఓటమి తప్పదు

- మువ్వా శ్రీనివాస్, కానూరి బుల్లెబాయి

ఎటపాక, మేజర్ న్యూస్ : ప్రజలందరూ అభివృద్ధినే కాంక్షించడంతో ప్రజాక్షేత్రంలో జగన్మోహన్రెడ్డికి ఓటమి తప్పదని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కానూరి బులెబ్బాయి అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గౌరీదేవిపేట గ్రామంలో కూటమి అభ్యర్థులైన అరకు బీజేపీ ఎంపి కొత్తపల్లి గీత, రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయానికి కాంక్షిస్తూ తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కానూరి బుల్లెబాయి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్, కానూరి బుల్లెబాయి మాట్లాడుతూ సొంత కుటుంబానికే న్యాయం చేయలేని వ్యక్తి,రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి వారు వ్యాఖ్యానించారు. సొంత బాబాయి హత్యకు గురై ఐదు సంవత్సరాలు గడిచిపోయినా ఇప్పటివరకు దోషులు ఎవరో కూడా తేల్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వైయస్ విజయలక్ష్మి కుమారుడు వైఖరి నచ్చక అమెరికా వెళ్లిపోయారన్నారు. మరోవైపు రక్తం పంచుకు పుట్టిన సోదరి షర్మిల ఏకంగా వేరే పార్టీలోకి వెళ్లి తన అన్న వైఖరిని ఎండ గడుతున్నారన్నారు. ఇక సొంత చిన్నాన్న (వైయస్ వివేకానంద కుమార్తె) కుమార్తె సునీత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిని అసహ్యించుకుంటున్నారన్నారు. మొత్తంగా చెప్పాలంటే జగన్ కుటుంబ సభ్యులే అతనికి ఓటు వేయుద్దని చెప్తున్నారని వారు ప్రస్తావించారు. ఇక వైయస్ జగన్మోహన్రెడ్డి పోటీ చేస్తున్న పులివెందులలో ఓటమి తప్పదన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని ఓటర్లలోనే మార్పు వచ్చినప్పుడు రాష్ట్రంలో మిగిలిన 175 నియోజకవర్గాలలో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటేస్తారని ప్రశ్నించారు. తమ ఓటమి తప్పదని తెలిసి కూడా వైసీపీ ఎమ్మెల్యేలు మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నారన్నారు.మాట తప్పి మడమ తిప్పిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత ఎన్నికల్లో 22 మంది ఎంపీలను గెలుచుకున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేక పోయారన్నారు. పోలవరం పూర్తి చేస్తానని, సుజల స్రవంతిని పూర్తి చేస్తానని ప్రజలకు మాయ మాటలు చెప్పారన్నారు. ఒక రాజధానికే దిక్కులేని పరిస్థితులలో మూడు రాజధానులు అంటూ ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొట్టారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓటమి పాలు అయిన తర్వాత ఇక జైలు జీవితం గడపక తప్పని పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. సైకో లాంటి జగన్ ముఖ్యమంత్రి కావాలో ప్రజలకు సంక్షేమాన్ని పంచే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితే ప్రజలు బానిసలుగా మారుతారని, అదే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోలపల్లి అప్పల స్వామి (శ్రీను), గోలపల్లి కిరణ్ కుమార్, అమరావరపు రాము, బుడగం హరినాథ్, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉలవల శివకనక రాజు, గడ్డం నాగరాజు, ఎన్నం శ్రీను, ఆకుల పుల్లారావు, కొత్తపల్లి నాగరాజు, పలుపు లేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ రోడ్ షో

- పోటెత్తిన జనసైనికులు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : ఎన్నికలు చివరి ఘట్టానికి చేరుకోవటంతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శుక్రవారం జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నాయకులతో కలిసి రోడ్డు షో నిర్వహించారు. పిఠాపురం నుండి గొల్లప్రోలు, చేబ్రోలు, దుర్గాడ గ్రామాల మీదగా జనసేన పార్టీ అధినేత టిడిపి, బిజెపి మిత్రపక్షాలనేతలతో, జనసైనికులతో రోడ్డు షో నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం తెలిపారు. ఈ రోడ్ షోలో కొంతమంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ సీఎం సీఎం పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. జనసేన పార్టీ అభిమానులు అంతకుముందు గొల్లప్రోలు పట్టణ శివారు బాయ్స్ హై స్కూల్ ఎలిఫెంట్ గ్రౌండ్ వద్ద పవన్కు ఘన స్వాగతం పలుకుతూ సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎలిఫెంట్ గ్రౌండ్లో టిడిపి, బిజెపి నాయకులతో ముచ్చటించారు. అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రాడ గ్రామం నుండి పిఠాపురం మీదగా రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాసు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సాయి ప్రియ సేవా సమితి అధినేత జ్యోతుల శ్రీనివాస్, పిఠాపురం స్థానిక నేత జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్, పిల్లా శివశంకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మాదేపల్లి శ్రీనివాస్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, బస్సు దుర్గాప్రసాద్, గొల్లప్రోలు టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, కడారి నాయుడు, టిడిపి నాయకుడు కడారి బాబ్జి, ఇతరులు పవన్ కళ్యాణ్ రోడ్ షోలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా జగన్ ఎమ్మెల్యేగా జగ్గిరెడ్డి గెలవాలని పాదయాత్ర

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : జరగనున్న ఎన్నికలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని చూడాలని రావులపాలెం సెంటర్ నుండి ఊబలంక, మెర్లపాలెం గ్రామాల మీదుగా వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం వరకు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు నియోజకవర్గ నలుమూలల నుండి వైసిపి పార్టీ కుటుంబసభ్యులు, ప్రజలు, నాయకులు భారీ ఎత్తున హాజరై జగ్గిరెడ్డి పాదయాత్రలో పాల్గొని వెంకటేశుని సన్నిధికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా నవరత్నాల పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందించామని అదే మమ్మల్ని గెలిపిస్తుందని అన్నారు. 13న జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా రాపాక వరప్రసాద్ ను గెలుపుకు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రతి కార్యకర్త, నాయకులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్రాజు, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీపీ కుండా అన్నపూర్ణ, నియోజకవర్గంలోని వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of pole.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **DATLA SUBBA RAJU**
S/O. VENKATA SATYA NARAYAN RAJU,
D.NO. 2-139/1, MURAMALLA VILLAGE,
I POLAVARAM MANDAL .

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent Candidate should write "Independent" here)

Name of Election : **General Elections of AP Legislative Assembly of 2024**

*Name Constituency : **No:43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY.**

I **DATLA SUBBA RAJU** (NAME of CANDIDATE), A CANDIDATE for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM COURT MUMMIDIVARAM	Cr. No.65/2011 I.Polavaram PS	PENDING	U/S 342, 143, 353, R/W 341PC CAUSING INCONVENIENCE TO PUBLIC BY CONDUCTING RASTA ROKO ON HIGHWAY AND CAUSED INCONVENI ENCE TO Public Servant WHILE DISLHARGING THAIR LAWFUL Duties.
2	JFCM COURT MUMMIDIVARAM	Cr. No.11/2023 I.Polavaram PS	PENDING	Sec.3 and 4 of Ap GAMING ACT FOUND IN COMMON GAMING HOUSE

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	NAME OF COURT & DATE(S) OF ORDERS)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM INPOSED	PUNISHMENT
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-2

(For Political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of Candidates set up by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **TELUGUDESAM PARTY**

Name of Election : **GENARAL ELECTION 2024, No.43 Mummidivaram Assembly Constituency**

Name of State/ UT : **ANDHRAPRADESH**

1	2	3	4		5		
Sl. No	NAME OF Constituency	NAME OF Candidate	(A) Pending criminal cases		B) Details about cases Of conviction for criminal offences		
			Name of Court, Case No. & Satatus of the case (s)	Sections of the Acts concerned & brief Description of Offence (s)	Name of the Court & date (s) of order (s)	description of offence (s) & Punishment Imposed.	Maximum punishment imposed
1)	MUMMIDIVARAM	Datla Subbaraju	Judicial First Class Magistrate Court Mummidivaram Cr.No. 65/2011 Pending	U/S 143, 342, 353, R/W 34, IPC, with a common intension causing hindrance to public servent while discharging his lawful duties	NIL	NIL	NIL
2)	MUMMIDIVARAM	Datla Subbaraju	Judicial First Class Magistrate Court Mummidivaram Cr. No. 11/2023 pending	U/S 3 & 4 of AP Gaming Act (Found in Common Gaming House)	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

అనపర్తిలో ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం

అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి నియోజకవర్గ కేంద్ర ప్రాంతమైన అనపర్తి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని, అభివృద్ధి పరుగులు తీస్తుందని, అవినీతికి తావు లేకుండా సుపరిపాలన సాగుతుందని అన్నారు. సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి గూడూరు శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థి డా. సత్తి సూర్యనారాయణ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఆదిలక్ష్మికి మహిళలు మద్దతుగా నిలిచి హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన పరిశీలనాధికారి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించిన 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల పరిశీలనాధికారి రాజేష్ జోగ్‌పాల్ శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఓటర్ల లిస్టు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్వో జె.సీతారామారావు, ఏఈఆర్వో వై.శ్రీనివాస్, తదితర సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధం కావాలి

- రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఈనెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు సిద్ధంగా ఉండాలని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో రిసెప్షన్‌సెంటర్ ఏర్పాట్లపై తాసిల్దారులు, డిప్యూటీ తాసిల్దార్లు, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులతో రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్, చింతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రిసెప్షన్ సెంటర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసామని తెలిపారు. 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాడ్లు, ఎన్నికల సామాగ్రి పోలింగ్ అధికారులకు అందజేయుటకు 23 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ ప్రక్రియ ఈనెల 12వ తారీకు ఉదయం ఏడు గంటల నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రారంభం అవుతుందన్నారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల విధులు నిర్వహించేందుకు పాడేరు,అరకు నుండి ఎన్నికల అధికారులు, సిబ్బంది 11వ తేదీన రావడం జరుగుతుందని, వీరికి వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా ఈవీఎంలు, వివి ప్యాడ్ లు పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లేటప్పుడు ఎండ వేడిమి తగలకుండా అదేవిధంగా ఇతరులు ఎవరు ఫోటోలు తీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలింగ్ అధికారులను సిబ్బందికి ఆయన తెలియజేయడం జరిగింది. ఎన్నికల సామాగ్రి తీసుకున్న వెంటనే చెక్ లిస్ట్ ప్రకారం ఎన్నికల అధికారులు సిబ్బంది చెక్ చేసుకుని విధంగా సూచనలు ఇవ్వాలని సెక్టార్ అధికారులకు ఆయన తెలియజేయడం జరిగింది. ఎన్నికల అధికారులకు పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లేందుకు వాహనాల పార్కింగ్ లెనోరో కాలేజీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అధికారులు సిబ్బంది, రూట్ అధికారులు, సెక్టార్ అధికారులు ఆయా రూట్లకు సంబంధించిన సిబ్బందితో ఎప్పటికప్పుడుఫోన్లోఎన్నికలవిధులపై సంప్రదించుకోవాలని ఆయన అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఏర్పాట్లపై నివేదికలు సమర్పించాలని ఆయన అన్నారు. 399 పోలింగ్ కేంద్రాలలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో రెండు వెబ్‌కాస్ట్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో పిడిఎంఎస్ యాప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఈ యాప్ లో 13వ తేదీన జరుగు ఎన్నికల పోలింగ్ శాతాన్నిఅదేవిధంగా ఎన్నికలు ఏ విధంగా జరుగుచున్నవి ఈ యాప్‌లోపొందుపరచాలని ఆయన అన్నారు. నెట్వర్క్ లేని ప్రాంతాలలో రన్నర్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈవీఎంలు, వివి ప్యాడ్ నిర్వహణ కొరకు ఇన్చార్జిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఈవీఎంలు, వివి పాడ్లుపై ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. 399 పోలింగ్ కేంద్రాల సమస్యలు తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దారులుకృష్ణజ్యోతి, ఏ.వి. రమణ, చలపతిరావు, డి.వి. సత్యనారాయణ, సత్య సులోచన,మురళీకృష్ణ, నాగమణి, నాగరాజు, డిప్యూటీ తాసిల్దార్ బి.రాజు,శివ, శ్రీధర్, స్వామి, చైతన్య, వీరభద్రరావు,బాలాజీ,సరిత,రవీంద్రబాబు,సుధాకర్ బాబు, ఎ.సత్య నారాయణ,రూట్ అధికారులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా చందనోత్సవ పూజ

కాకినాడ, మేజర్ న్యూస్ : అక్షయ తదియ సందర్భంగా స్థానిక గోడారి గుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో చందనోత్సవ పూజ శుక్రవారం ఘనంగా జరిగింది. మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణస్వామికి, శ్రీ లక్ష్మీదేవికి శ్రీ ఆంజనేయ స్వామికి శ్రీ ఉమా సాంబశివ లింగానికి చందన లేపన పూజ సుమారు రెండు గంటల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైశాఖమాసములో అక్షయ తదియ నాడు విశేషాలతో కూడిన ఈ పర్వదినమున పరశురామ జయంతితో పాటు సింహాచల నరసింహ స్వామి నిజరూప దర్శనం మరియు పవిత్రగంగా భూమిని స్పర్శించిన రోజు ఇలా అనేక విషయాలు ఈరోజు ప్రారంభమైనదిగా అత్యంత శుభ సూచకంగా పురాణాల్లో సైతం ప్రస్తావించబడిందని యాతగిరి మద్వేష్ అన్నారు. పూజ్య గురుదేవులు సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో చందనోత్సవ పూజ కార్యక్రమం విశేషంగా నిర్వహించబడిందన్నారు. స్వామివార్లకు మామిడిపళ్ళ పూజా కార్యక్రమాన్ని చెన్నైకి చెందిన ద్రౌపతమ్మ జరిపించగా మిగిలిన సేవా కార్యక్రమాలు భక్తుల సహకారంతో నిర్వహించబడిందని చెప్పారు. భక్తులందరికీ చందన ప్రసాదాన్ని మూడు రోజులు తర్వాత అందజేయబడుతుందని భక్తుల దర్శనార్థం ఆదివారం వరకు చందన లేపన దర్శనం ఉంటుందని వివరించారు. చందనోత్సవ కార్యక్రమంలో నిర్వహించడం ద్వారా అనేక శుభ ఫలితాలను భక్తులు పొందగలరని దానికి సంబంధించిన పలు విశేషాలను వివరించారు. లక్ష్మి స్వరూపంగా భావించే చందన ప్రసాదాన్ని ప్రతి ఒక్కరు స్వీకరించాల్సిందిగా కోరారు. ఇతర ప్రాంతాలలో ఉన్న వ్యక్తులకు ఈ ప్రసాదాన్ని పోస్టు ద్వారా అందజేయబడుతుందని, వారి చిరునామాను 98484 84192 వాట్సాప్ లో పొందుపరచాల్సిందిగా తెలియజేశారు.

వైసీపీకి ప్రజలు నీరాజనం

సామర్లకోట, మేజర్ న్యూస్ : వైసీపీ పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు కు మద్దతుగా ఆయన సతీమణి చంద్రకళ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆమెకు ప్రజలు నీరాజనం పట్టారు. సామర్లకోట పట్టణం లోని 4వ వార్డు బ్రౌన్ పేటలో లో వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం చంద్రకళ చేపట్టారు. తొలుత వార్డు పరిధిలోని కోదండ రామపురంలో డా. బి ఆర్ అంబేత్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ఎన్నికల ప్రచారన్ని నిర్వహించి ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఘన విజయాన్ని కలిగించాలని కోరారు. స్థానికులు, మీ ముందు పెరిగిన విద్యావంతుడైన దవులూరి దొరబాబును ఎమ్మెల్యే గా గెలిపించుకుని అభివృద్ధిని చూర గొనాలని ఆమె అభ్యర్థించారు. అనంతరం బ్రౌన్ పేట లోని 4వ వార్డులో చంద్రకళ ఎన్నికల ప్రచారన్ని చేపట్టాగా ప్రజలు ఆమెకు అడుగడుగునా హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్ పర్సన్ అవాల రాజేశ్వరి, మహిళా కౌన్సిలర్ లు పాలిక కుసుమ,చిట్టీమాని రాఘవ, మాల మహానాడు రాష్ట్ర నాయకులు లింగం శివ ప్రసాద్, పార్టీ నాయకులు ముమ్మిడి రమణ పాల్గొన్నారు.

ఏపీ బాగుపడాలంటే బాబు రావాలి

- టిడిపి ప్రొఫెషనల్స్ వింగ్ సైకిల్ ర్యాలీ

అమలాపురం, మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అధ్వాన్నంగా మారిందని టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. అమలాపురం పట్టణంలో టిడిపి ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో టిడిపి ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావుల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం నాడు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలలో ఐటి, సాఫ్ట్‌వేర్ రంగాలలో పని చేస్తున్న స్థానిక యువత ఈ ర్యాలీలో పాల్గొని టిడిపికి మద్దతుగా నినాదాలు చేశారు. 'మేము సైతం రాష్ట్రం కోసం..', 'ఓట్ ఫర్ సిబిఎన్', 'జాబు కావాలంటే బాబు రావాలి', 'సైకో పోవాలి- సైకిల్ రావాలి' అంటూ ఐటి యువత నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు మాట్లాడుతూ టిడిపి హయాంలో చంద్రబాబు, లోకేష్ కృషితో అనేక ఐటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నగరాలకు వచ్చాయని, వేలాదిమంది యువతకు ఉద్యోగాలు లభించాయని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే 'జె' ట్యాక్స్ కి భయపడి ఆయా కంపెనీలు రాష్ట్రం విడిచిపోయాయని, ఫలితంగా యువతకు నూతన ఉద్యోగాల మాట అటుంచి..ఉన్న ఉద్యోగాలే కోల్పోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నేడు దాదాపు 20 లక్షల మంది యువత ఉపాధి లేక అల్లాడిపోతున్నారని చెప్పారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే ఈ రాష్ట్రం భవిష్యత్ బాగుంటుందని సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్ష, కార్యదర్శులు కడలి దేవి ప్రసాద్, భాస్కర్ల రవితేజ ఆధ్వర్యంలో ఈ సైకిల్ ర్యాలీ అమలాపురం గడియార స్తంభం సెంటర్లో ప్రారంభించి నల్ల వంతెన, ఎర్ర వంతెన, వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డు, పుల్లయ్య గారి రామాలయం సెంటర్, శ్రీరాంపురం సెంటర్, హైస్కూల్ సెంటర్, గోఖలే సెంటర్, బ్యాంక్ స్ట్రీట్, నారాయణపేట, సినిమా రోడ్డు, అమలాపురం బస్టాండ్, మున్సిపల్ కాలనీ, ఎఎంజి కాలనీ వరకు సుమారు 10 కిలోమీటర్లు నిర్వహించారు. జోన్-2 తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు మంతెన సీతారామరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టిడిపి జిల్లా ప్రధానకార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, టిడిపి ఐటి వింగ్ రాష్ట్ర నాయకులు దాట్ల రవివర్మ, అమలాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, భాస్కర్ల రామకృష్ణ, అల్లవరం మండల అధ్యక్షుడు దెందులూరు సత్తిబాబు రాజు, తెలుగుదేశం పార్టీ జూన్ 2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్, పెద్దాపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, అల్లవరం టిడిపి సీనియర్ నాయకులు దాట్ల రవి వర్మ యాత్రలో పాల్గొని తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు కారుపర్తి గంగాధరం, పాటి రామయ్య, కొప్పాడి రామకృష్ణ, పొన్నాల రాజు, ఘంటసాల వీరబాబు, పెంటపాటి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరంలో కూటమిదే విజయం

-జనసంద్రంతో దద్దరిల్లిన పి.గన్నవరం

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి. గన్నవరం మండలంలోని లంకల గన్నవరం, వాడ్రేవుపల్లి, మానేపల్లి గ్రామాలలో పి. గన్నవరం అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన ఆయనకు పలుచోట్ల మహిళలు హారతులు పట్టి ఆశీర్వాదం అందజేశారు. పలుచోట్ల భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాడ్రేవుపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనకు మద్ద తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకుడు పట్నాల దత్తాత్రేయ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెంటపాటి శ్రీనివాసరావు తదితరులు, ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఈ గన్నవరం నియోజకవర్గ కో కన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి, మాజీ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి, సర్పంచ్ లు పసలపూడి రామకృష్ణ, ప్రత్తిపాటి ఉమామహేశ్వరి, బొండాడ నాగమణి, ఎంపీటీసీలు పాలూరి వీరభద్రం, ఆదిమూలం సూర్యనారాయణ, పులపర్తి చిన్న వెంకటలక్ష్మి, పప్పుల సాయిబాబు, నేలపూడి దామోదర్, నాయకులు తోలెటి సత్తిబాబు, పెచ్చెట్టి పెద్ద, సంసాని పెద్దిరాజు, సాధనాల జెడి, లంకే చిరంజీవి, వేమన రామకృష్ణ, యల్లమిల్లి రామ్మోహన రావు, గోగి రమేష్, ముద్దుల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల మద్దతు కోరిన ఎమ్మెల్యే

-సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయండి-ఎమ్మెల్యే

అనపర్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి న్యాయవాదులకు అండగా నిలిచారని, లా నేస్తం పథకం ద్వారా అనేకమంది న్యాయవాదులకు లబ్ధి చేకూరిందని అనపర్తి ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తిలో కోర్టుకు శాశ్వత భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందంజలో ఉందని రానున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని రామవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేకి మద్దతుగా రామవరం గ్రామం ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి గడపగడపకి వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గడపగడపకు వెళ్తున్న ఎమ్మెల్యేకు ప్రజల వద్ద నుండి విశేష ఆదరణ లభిస్తుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ ఎన్నికల ప్రచారంలో నాకు మద్దతుగా నిలిచి, నా ఎన్నికల ప్రచారంలో అధిక సంఖ్యలో ప్రజలు భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండోసారి తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి పార్లమెంట్ అభ్యర్థిగా గూడూరు శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైసిపి అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజు దగ్గర పడిందని రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిని మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో శిరీష దేవి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ ప్రజారంజక కార్యక్రమాలకు ప్రజలు మద్దతు పలుకుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనకు విసుగెత్తిపోయిన ప్రజలు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, ఈనెల 13 ఎన్నికల తర్వాత వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొడతారని శిరీష దేవి విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయన్నారు. జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల సమన్వయంతో ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో మోసపూరిత హామీలతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఈ రాక్షస పాలనను ప్రజలు తరిమికొడతారని శిరీష దేవి అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ఎమ్మెల్సీ అనంతబాబు ఆగడాలు మితిమీరాయని మహిళ ఎమ్మెల్యే అడ్డుపెట్టుకొని ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్నాడని శిరీష దేవి ఆరోపించారు. పోలవరం నిర్వాసితులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే న్యాయం జరుగుతుందని వైకా ప్రభుత్వం హామీలు ఇచ్చి నిర్వాసితులను మోసం చేసిందని శిరీష దేవి ఆరోపించారు. తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితులకు పూర్తి పునరావాసం, భూములకు సంబంధించి నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పింఛన్‌దారులు చాలామంది అర్హులు కాదని తొలగించి అన్యాయం చేశారని వారందరికీ తెలుగుదేశం ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను మోసం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. ఈనెల 13 జరిగే ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని శిరీష దేవి అన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూ రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందాయని, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు తప్ప అభివృద్ధి శూన్యం విమర్శించారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నా లేకపోయినా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిందని అన్నారు. గిరిజనులకు న్యాయం చేయాల్సిన ఐటిడిఏలో గతనాలుగుసంవత్సరాలుగా పాలకవర్గ సమావేశం జరపలేదని, ప్రభుత్వ వైఫల్యానికి ఇదే నిదర్శనమని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యేకు నేరుగా వారి సమస్యలు చెప్పుకునే అవకాశం గత ఐదు సంవత్సరాలుగా లేదని ఎమ్మెల్యేగా శిరీష దేవి విజయం సాధించిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ పార్టీ పరిశీలకుడు హర్షవర్ధన్, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- సిటీ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లపై స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సెక్టార్ అధికారులతో సమీక్షించారు. అనంతరం స్మార్ట్‌సిటీ కార్యాలయంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులతో ఆర్వో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందురోజు 12వ తేదీన మెక్లారిన్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆయన సూచనలు ఇచ్చారు. ఈవీఎంలతో పాటు ఇతర సామాగ్రిని ఆయా పోలింగ్ స్టేషన్లకు తరలించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై తీసుకోవలసిన జాగ్రత్తలను అక్కడఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులకు ఆదేశాలిచ్చారు. అలాగే 13వ తేదీన పోలింగ్ అనంతరం ఈవీఎంల తరలింపు, ఇతర అంశాలకు సంబంధించి జేఎన్‌టీయుకే ఆవరణలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ వద్ద కల్పించాల్సిన విద్యుత్, సౌండ్ సిస్టమ్, ఇతర సదుపాయాలపై చర్చించి ఆదేశాలిచ్చారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా సజావుగా జరిగేలా ప్రతీ ఉద్యోగి కష్టించి పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎస్ఈ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఆర్వో చల్లన్నదొర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఆర్.కృష్ణయ్యపై టీడీపీ దాడి

-కృష్ణయ్యపై దాడి చేయడమంటే బీసీలపై దాడి చేయడమే

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు -డాక్టర్ అనుసూరి పద్మలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, వైసీపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ ఆర్.కృష్ణయ్యపై తెలుగుదేశం పార్టీ రాళ్ళదాడి చేయడాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికల్లో గెలవాల్సిన టీడీపీ నాయకులు ప్రత్యర్థులపై భౌతిక దాడులకు దిగడం పిరికిపంద చర్య అని ఆమె మండిపడ్డారు. 50 ఏళ్ళుగా బీసీ ఉద్యమాన్ని తన భుజాలపై మోస్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో బీసీలకు ఆరాధ్యుడైన ఆర్ కృష్ణయ్యపై దాడిచేయడమంటే బీసీ కులాలపై దాడి చేయడమేనని డాక్టర్ పద్మలత పేర్కొన్నారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్. రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఎన్.వి. శేఖర్, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్,సిబ్బందికె.వి.డి.ప్రసాద్,వరహాలు, క్రాంతి వీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి విధులను కేటాయించడం జరిగింది

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు 2024 నకు సంబంధించి 51-రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఆనం కళాకేంద్రం, రాజమండ్రిలో బి.ల్.ఒలు, సూపర్ వైసర్లు, సెక్టార్ ఆఫీసర్లు తదితర ఆఫీసర్లతో జాయింట్ కలెక్టర్, రాజమండ్రీ రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్‌తేజ్‌భరత్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి విధులను కేటాయించడం జరిగిందని ఆర్వో ఎన్. తేజ్ భరత్ తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, రాజమండ్రి రూరల్, కడియం అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి, రాజమండ్రి రూరల్ (అర్బన్ పార్ట్) లకు బాధ్యతలు అప్పగించటం, వీల్ చైర్ అటెండెంట్స్ ను టాగ్ చెయ్యటం, మంచి నీటి సదుపాయాలు మొదలగు పనులను కేటాయిస్తూ తగిన సూచనలు ఇవ్వడమైనది. బూత్ స్థాయి అధికారులు లిస్టు ప్రిపరేషన్ మరియు పోస్టల్ బ్యాలట్ స్టాంపింగ్ పూర్తి చేయడమైనదని తెలిపారు. మే 12 వ తారిఖు లోపు ఎన్నికల సిబ్బందికు వారి పాత్రను వివరించి అప్పగించిన పనులను సజావు గా జరిపించవల్సిందిగా తెలిపారు. వోటర్లు అందరు ఎన్నికలలో పాల్గొనడానికి అన్ని రకములుగా స్వీప్ కార్యక్రమం రూపొందించా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటి కలెక్టర్ పి. సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ ఆదేశం

కాకినాడ,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయటంతో పాటు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ రోజు దగ్గరపడుతున్న నేపథ్యంలో చివరి 72 గంటలు, పోటీలో నిలిచిన అభ్యర్థులు శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసిన అనంతరం ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల ద్వారా తనిఖీలు, మండల కేంద్రాల్లో ఈవీఎం, వీవీప్యాట్ స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాల కల్పన, పోలింగ్ సిబ్బందికి భోజన, ఇతర వసతి, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాట్లు వంటి అంశాలపై చేపట్టాల్సిన చర్యలపై ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, క్షేత్రస్థాయి అధికారులు.. తహసీల్దార్లు, ఎంపీడీవో ఇతర అధికారులతో కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024 నిర్వాహణలో భాగంగా చివరి 72 గంటలు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. ప్రధానంగా క్రిటికల్ పోలింగ్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం సాయంత్ర 6 గంటలతో పోటీలో నిలిచిన అభ్యర్థులకు ప్రచారం చేసేందుకు గడువు ముగియనున్నదన్నారు. ప్రచారం ముగిసిన అనంతరం ఎటువంటి నగదు, ఇతర ప్రలోభ వస్తువులు పంపిణీ జరగ కుండా కళ్యాణ మండపాలు, సామాజిక భవనాలు, ఇతర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రతిమండలకేంద్రంలో, తహసీల్దార్ కార్యాలయంలో తాత్కాలిక ఈవీఎంలు, వీవీపాట్స్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ రోజున ఈవీఎంలలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా బెల్ ఇంజనీరింగ్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అంధులకు బ్రెయిలీ ఓటరు స్లిప్స్ పంపిణీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎంపీడీవోలు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు, సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశుభ్రంగా తిర్చిదిద్దాలన్నారు. ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, మందులు అందుబాటులో వుంచాలని ఆయన తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కు ముందు రోజు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రణాళిక ప్రకారం పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఎటువంటి వాహనాలకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు ఎవరు మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున ఎటువంటి సమస్యలు తలెత్తిన తమ పరిధిలోని సెక్టార్, మైక్రో అబ్జర్వర్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగించేందుకు అధికారులు సమన్వయంతో చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, డీపీవో కె.భారతి సౌజన్య, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఎం అండ్ హెచ్వో డా. జే.నరసింహ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాపులంతా వైసీపీ అభ్యర్థులను బలపరచండి

- జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు కన్నబాబు

- వైసీపీ ఎంపీ అభ్యర్థి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబును సత్కరించిన కాపు సద్భావన సంఘం

కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ : కాపులంతా వైసిపి పార్టీ అభ్యర్థులను బలపరచాలని వైస్సార్సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్డు లో ఉన్న ఆంధ్ర కాపు సద్భావన సంఘం ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాపు సంఘాల ప్రతినిధులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద ఏర్పాటుచేసిన కాపు నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథులుగా కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమల శెట్టి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు పాల్గొన్నారు. చిట్నీడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్డు కాపు కళ్యాణ మండపంకు వెళ్లే ఆర్టీవో జంక్షన్ వద్ద ఆంధ్ర భోజ శ్రీకృష్ణదేవరాయల వారి కాంస్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే కన్నబాబు సహకారం మరువలేనిది అని కొనియాడుతూ సంఘ ఉపాధ్యక్షులు వినాయక మాధవరావు కార్యవర్గ సభ్యులు పూలమాలవేసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సునీల్, కన్నబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ కాపులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని కాపులంతా మమ్మల్ని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీరామచంద్రమూర్తి, జడ్పిటిసి యాళ్ల సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ మణికుమార్, రాజారపు కృష్ణ, సివిల్ సప్లై స్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, జెఎన్టియుకె ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బెజవాడ సత్యనారాయణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి, అనిశెట్టి రామకృష్ణ, సానా శ్రీను తదితర కాకినాడ రూరల్ కరప కాపు నాయకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి భారీ ర్యాలీ

సామర్లకోట, మేజర్ న్యూస్ : పెద్దాపురం నియోజక వర్గంలో తెదేపా కూటమి ప్రచార బైక్ ర్యాలీ భారీ స్థాయిలో జరిగింది. శుక్రవారం సాయంత్రం సామర్లకోట బ్రౌన్ పేట సెంటర్ లో భారీ బైక్ ర్యాలీని ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప ప్రారంభించగా ప్రచార రథం పై జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), నియోజక వర్గ బిజెపి కన్వీనర్ విత్తనాల వెంకటరమణ లు ఉండి ర్యాలీని నడిపించారు. తొలుత బ్రౌన్ పేట సెంటర్ నుంచి కొంతదూరం ఎమ్మెల్యే రాజప్ప పాదయాత్ర చేపట్టి తదుపరి ప్రచార రథం ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీని కొనసాగించారు. సామర్లకోట మండలం నుంచి నాయకులు అడబాల కుమార స్వామి, తోటకూర శ్రీనివాస్, పెద్దాపురం మండలాల నుంచి రాజా సూరిబాబు రాజుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, అభిమానులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఈ బైక్ ర్యాలీ పాత ఎమ్మార్వో కార్యాలయం, బళ్లామార్కెట్, గాంధీబొమ్మ సెంటర్ మీదుగా స్టేషన్ సెంటర్ కు చేరుకొని అక్కడ నుంచి మఠం సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీని మెహర్ కాంప్లెక్స్, ప్రసన్నఆంజనేయ స్వామి ఆలయం మీదుగా పెద్దాపురం వైపు కొనసాగింది. అక్కడ నుంచి పెద్దాపురం మెయిన్ రోడ్డు మీదుగా దర్గానగర్ మీదుగా గుర్రాల సెంటర్ వరకూ కొనసాగించి ముగించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే రాజప్ప, ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి నాయకత్వాన్ని బలపరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను సైకిల్ గుర్తుపైనా, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ ను గాజు గ్లాస్ గుర్తుపైనా ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, ముత్యం రాజుబాబు, గోలి వెంకట అప్పారావు చౌదరి, వల్లూరి దొర, ఎస్ రెహ్మాన్, ఎం డి సైఫుల్లా, అందుగుల జార్జి చక్రవర్తి, గొల్లపల్లి కామరాజు, సలాది వెంకటేశ్వర రావు, దాట్ల శ్రీనివాస్, నిమ్మకాయల కిరణ్, జనసేన జిల్లా కార్యదర్శి పిట్టా జానకి రామారావు, జిల్లా మహిళా నాయకులు పెంకె వెంకటలక్ష్మి, మంచెం సాయి, సరోజ వాసు, బిజెపి నాయకులు అధిక సంఖ్యలో నియోజక వర్గ పరిధిలోని కూటమి పార్టీలనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 16,169 మంది ఓటర్ల ఓటు హక్కు వినియోగం

-జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని నెం.8 రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోం ఓటింగ్, ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, అత్యవసర విభాగలో సేవలందించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కల్పించడం జరిగిందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 16,169 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

-నియోజకవర్గాల వారీగా పాలైన పోస్టల్ బ్యాలెట్ లు..

040- అనపర్తి హోం ఓటింగ్.. 397మంది, ఎన్నిక విధునిర్వహించే వారు..1054 మంది, అత్యవసర సర్వీస్ ఉద్యోగులు 26 మంది, మొత్తం..1477మంది..049- రాజానగరం హోం ఓటింగ్.. 98 మంది, ఎన్నికలలో విధులు నిర్వహించే వారు..1244 మంది, అత్యవసర సర్వీస్ గల ఉద్యోగులు 34 మంది, మొత్తం..1376 మంది..050- రాజమండ్రి సిటీ హోం ఓటింగ్.. 202 మంది, ఎన్నికలలో విధులు నిర్వహించే వారు.. 2618 మంది, అత్యవసర సర్వీసు లలో ఉన్న ఉద్యోగులు 28 మంది, మొత్తం..2848.051- రాజముండ్రి రూరల్ హోం ఓటింగ్.. 105 మంది, ఎన్నికలలో విధులు నిర్వహించే వారు..2372 మంది, అత్యవసర సర్వీసులని అందించే ఉద్యోగులు 81 మంది, మొత్తం..2558054- కొవ్వూరు హోం ఓటింగ్.. 130 మంది, ఎన్నికలలో విధులు నిర్వహించే వారు..1372 మంది, అత్యవసర సర్వీసులని అందించి ఉద్యోగులు 25 మంది, మొత్తం..1527..055- నిడదవోలు హోం ఓటింగ్.. 268 మంది, ఎన్నికలలో విధులు నిర్వహించే వారు..1236 మంది, అత్యవసర సర్వీస్ గల ఉద్యోగులు 05 మంది మొత్తం..1509 మంది..

066- గోపాలపురం హోం ఓటింగ్.. 76 మంది, ఎన్నికలలో విధులు నిర్వహించే వారు..1159 మంది, అత్యవసర సర్వీసులు అందించే ఉద్యోగులు 03 మంది మొత్తం..1238 మంది..జిల్లాలో మొత్తం 16,169 మంది హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకొనగా, ఇందులో హోం ఓటింగ్.. 1276 మంది, ఎన్నికలలో విధులు నిర్వహించే వారు..14584 మంది, అత్యవసర సర్వీసు లు అందించే ఉద్యోగులు 309 మంది మొత్తం..16,169 మంది వున్నారు.ఇందులో అంతర్ జిల్లాల వారు ఎన్నికలలో విధులు నిర్వహించే వారు..3529 మంది, అత్యవసర సర్వీసులు అందించే ఉద్యోగులు 107 మంది మొత్తం..3636 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రచారాల హెూరు.. ప్రలోభాలు జోరు..

-ఓటుకు వెయ్యి నుండి 2 వేలు వరకు పంపిణీ

-కొరవడిన నిఘా వ్యవస్థ

కొత్తపేట,మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అభ్యర్థుల ప్రచారాలతో హెూరిత్తిస్తున్నారు.దానితోపాటుగా అభ్యర్థులు ప్రలోభాలకు తెరలేపినట్లు సమాచారం.కులసంఘాల ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టిందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.సార్వత్రికఎన్నికల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో మార్మోగిన ప్రచారానికి శనివారం ఐదు గంటలతో తెరపడనుంది.కొన్నిరోజులుగా కాళ్లకు చక్రాలు పెట్టకున్నట్టు తిరిగిన అభ్యర్థులు తమ ప్రచారాల గడువు ముగియనుండడంతో పరిమితమవ్వనున్నారు.అభ్యర్థులు ర్యాలీలు,పాదయాత్రలు చేపట్టారు .అయితే ప్రచారం ముగియడంతో డబ్బు,బిర్యానీ,మద్యాలతో ప్రలోభాలకు తెరలేపేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.ఈ రెండు రోజులు ఏ ఒక్క అవకాశాన్ని జార విడవనీయ కుండా ఓటర్లను తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్నారు.ఇందులో భాగంగా అన్నీ రాజకీయ పార్టీలు కుల సంఘాలపై దృష్టి కేంద్రీకరించాయి.అన్నీ పార్టీల నుంచి ఈసారి అభ్యర్థులు నువ్వా నేనా అంటూ బరిలోకి దిగారు.ఏ అభ్యర్థి గెలిచినా తక్కువ మెజార్టీతో బయటపడతాడని భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రతి ఓటు లెక్కను పరిగణలోకి తీసుకుంటున్నారు. ఓట్ల పండుగ అంటే అందరికీ గుర్తొచ్చేది పార్టీల ప్రచారం, రాజకీయ పార్టీల మధ్య విమర్శలు.. ఎక్కడ చూసినా పార్టీ జెండాలు.. పోలింగ్ సమయం దగ్గరపడుతున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్షన్.. వీటన్నింటికి తోడు చివరి రెండు రోజులు అంటే పంపకాల సమయం...ఇటీవల కాలంలో ఓటుకు నోట్ల పంపిణీ ఎక్కువైపోయింది.కావాలని ఓటర్లు అడగకపోయినా..డబ్బులిస్తే ఓట్లు వేస్తారనే ఆశతో ప్రధాన పార్టీలు డబ్బుల పంపిణీకి శ్రీకారం చుడుతున్నాయి.ఒక్కో ఓటు కు రూ.వెయ్యి నుండి రెండు వేల రూపాయల వరకు పంపిణీ చేస్తున్నారు.గతంలో ఎన్నికల పోలింగ్‌కు ముందు రోజు నోట్ల పంపిణీ జరిగేది. ప్రస్తుతం పోలింగ్‌కు నాలుగైదు రోజుల ముందే పంపకాలను ప్రారంభించేశారు.ఎన్నికల సంఘం నిఘా నేపథ్యంలో నమ్మకస్తుల ద్వారా ఈ తంతు పూర్తి చేసేలా ఆలోచన చేస్తున్నారు.ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో నిఘా వ్యవస్థ కొరవడిందంటూ పలువురు విమర్శిస్తున్నారు.

ఓటర్లందరూ కాంగ్రెస్ వైపేఓటర్లందరూ కాంగ్రెస్ వైపే

- ఎంపి అభ్యర్థి జంగా గౌతమ్

అమలాపురం, మేజర్ న్యూస్ : భూపయ్య అగ్రహారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన శుక్రవారం జరిగినది. ఈ సమావేశంలో అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగా గౌతమ్ మాట్లాడుతూ పల్లెల్లో పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓటర్లు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలో విజయం సాధిస్తుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ మరియు ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు పథకాలు ప్రజల్లోకి చొచ్చుకు పోయాయని ఓటర్లు స్పందన కాంగ్రెస్ వైపే ఉందని అన్నారు. అలాగే 13న జరగబోవు ఎన్నికల బూత్ ఏజెంట్లు కార్యనిర్వాహణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఏఐసిసి మెంబర్లు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పిసిసి డెలిగేట్ కల్వకొలను తాతాజీ, పీసీసీ అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు, గెడ్డం సురేష్ బాబు, పిసిసి జనరల్ సెక్రెటరీ లు మాచవరపు శివన్నారాయణ, మహమ్మద్ ఆరిఫ్, జిల్లా బీసీ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ చైర్మన్ వడ్డీ నాగేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహబూబ్ షకిలా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్ దామిశెట్టి జయ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటి ప్రవీణ్ కుమార్, మాజీ కన్వీనర్ వాకపల్లి రాంబాబు, పిసిసి డెలిగేట్ ధోనిపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం వారి శాస్త్రీయ సలహా సంఘ సమావేశం

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : శాస్త్రీయ సలహా మండలి సమావేశం 2024 గురువారం స్థానిక రాజమహేంద్రవరంలోని కేంద్ర పొగాకు పరిశోధన సంస్థలో కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం వారి శాస్త్రీయ సలహాసంఘసమావేశం నిర్వహింపబడినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మరియు చైర్మన్గా డైరెక్టర్ డా.మాగంటి శేషు మాధవ్, వ్యవహరించగా, భారత వరి పరిశోధనా సంస్థ హైదరాబాద్ నుండి డా.పి.ముత్తురామన్, ప్రధాన శాస్త్రవేత్తబీ తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ అధికారిఎస్. మాధవ రావు జిల్లా ఉద్యాన పంటల అధికారి బి. సుజాత కుమారిబీ ఎస్వీ యూనివర్సిటీ హెడ్ పశుసంవర్ధక విభాగము డా.బి ఈశ్వరరావుబీ జాయింట్ డైరెక్టర్ మత్స్యశాఖ డా. కృష్ణారావుబీ డా. సి.హెచ్. నరసింహ రావు, కోఆర్డినేటర్,ఏరువాక కేంద్రం, రాజమండ్రిబీ డా.దయాకర్, కోఆర్డినేటర్, పెద్దాపురంబీ డా. హైమ జ్యోతి, డా.అమ్మాజీ,ప్రధానిశాస్త్రవేత్తలు,ఏరువాక కేంద్రం, రాజమండ్రిబీ వ్యవసాయ పరిశోధన స్థానం, పెద్దాపురం హెడ్ డా. రామభద్రరాజుబీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మ, డా. వై. జ్యోతిర్మయిబీ డా.జాతీయ పూల పరిశోధన స్థానం, వేమగిరిబీ డా. ఎన్.బీ.వి.చలపతిరావు, హెడ్, అంబాజీపేట కొబ్బరి పరిశోధన స్థానంబీ డారవీంద్ర కుమార్, సీనియర్ శాస్త్రవేత్త, కొవ్వూరు అరటి పరిశోధనా స్థానం డైరెక్టర్లు, ఎన్జీవో సభ్యులు, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు. డా. వి.ఎస్.జి.ఆర్. నాయుడు స్వాగతోపన్యాసం చేస్తూ కె వి కే గత సంవత్సరంలో చేపట్టిన కార్యకలాపాలు మరియు వాటి ఫలితాలను వివరించారు.డా. ఎం. శేషు మాధవ్, డైరెక్టర్ మాట్లాడుతూ కేవీకే ద్వారా చేపట్టిన కార్యక్రమాలు మరియు టెక్నాలజీలు రైతులకు చేరే విధంగాఉండాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందే విధంగా రైతులకు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. డా.పి.ముత్తురామన్, ప్రధాన శాస్త్రవేత్త, హైదరాబాద్, మాట్లాడుతూ పసుపు, మిరప, ఆమదం, అశ్వగంధ మొదలైన పంటలపై ప్రదర్శనలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనలను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశాల సందర్భంగా డా. వి.ఎస్.జి.ఆర్. నాయుడు సేద్య పంటలు మరియు పశువిజ్ఞాన విభాగాల గత సంవత్సర ఫలితాలను మరియు రాబోయే సంవత్సరం(2024)లో చేపట్టవలసిన కార్యక్రమాలను సభ్యులకు తెలియజేశారు.ఉద్యాన పంటలు మరియు గృహ విజ్ఞాన విభాగం కు సంబంధించిన గత సంవత్సరం(2023) కార్యక్రమాలు, ఫలితాలను మరియు రాబోయే సంవత్సరం(2024)లో చేపట్టబోయే కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జి.వి.ఆర్. సత్యవాణి, ఉద్యాన పంటల అధికారి వివరించారు. టీ. విజయ వర్ధన్, సస్యరక్షణ అధికారి, సస్యరక్షణ విభాగపు ఫలితాలను ప్రజెంట్ చేశారు. 2024 సంవత్సరంలో జరగబోయే కార్యక్రమాలను వివరించారు.ఈ శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో వివిధ పంటలకు సంబంధించిన శాస్త్రవేత్తలు సూచించిన సలహాలను కెవికె శాస్త్రవేత్తలు వారి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికల రిపోర్టులో పొందుపరచుకుంటూ సరైన మార్పులు చేసుకుంటూ నిర్ధారించుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా 'బైపాస్ ఫ్యాట్' (అన్నాశయ రక్షిత కొవ్వు) అనే కరపత్రం ముఖ్య అతిథుల ద్వారా పాడి రైతుల ప్రయోజనార్థం విడుదల చేయబడింది. రైతుల ప్రశ్నలకు శాస్త్రవేత్తలు తగిన సూచనలు, సలహాలతో ఈ కార్యక్రమం ముగిసినది.

మార్పునకు నాంది పలకండి

- ఎన్నికలు శాంతియుతంగా జరుపుకుందాం..

- పంతం నానాజీ

కాకినాడ రూరల్,మేజర్ న్యూస్ : ఒక్క అవకాశం అని రాష్ట్రాన్ని నిలువునా ముంచాడని, మరో అవకాశం ఇస్తే రాక్షస పాలనే రాజ్యమేలుతుందని, ఓటుతో ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడాలని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ నియోజకవర్గ కరప మండలంలో పెద్దాపురపాడు,యండమూరు, విజయరాయుడు పాలెం, 47వ డివిజన్లో రోడ్ షో ప్రచార కార్యక్రమం యాత్ర జరిగింది. కార్యకర్తలు, నాయకులు అభిమానాన్ని చాటుతూ ఆయన్ను గజమాలతో సత్కరించారు. రోడ్ షోతో పాటు ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు అధికారం చేపడితే, అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం ముందుకెళ్తుందన్నారు. ఈ ఐదేళ్లలో విధ్వంసకరమైన పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారన్నారు. ఈ లోటుని పుడ్చాలంటే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాలన్నారు. యువతకు నిరుద్యోగ భృతి తోపాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెలా 1500, వృద్ధులకు నెలకు 4000 పెన్షన్లతో ఉమ్మడి మేనిఫెస్టో మంచి ఆదరణ పొందుతుందన్నారు. కాకినాడ రూరల్‌లో ఎనిమిది అంశాలతో మినీ మేనిఫెస్టో సిద్ధం చేశామని, మౌలిక సదు